# దేవుని ప్రధాన కదలికల యొక్క సంగ్రహము

## A Summary of God's Major Moves

## ఉపోద్ఘాతము

ఈ అధ్యయనమును మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తల వైపునకు ముందుకు తీసికొనివెళ్ళుటకు, గత పాఠములోని వరుస అంశములపై శ్రద్ధ నిలుపునట్లు మిమ్మును సిద్ధపరచుట ఈ పాఠము యొక్క గురి. సువార్తలలోని యేసు బోధలు, మొదట యూదులు మరియు యూదా మత ప్రవిష్టులకు సమర్పింపబడినవి. యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తరువాత, ఆయన బోధలు లోకమునకు మరియు "వాగ్దాన పిల్లల" కొరకు అందుబాటులోనికి తేబడినవి. అబ్రాహాము ద్వారా దేవుని వాగ్దానములు తుదకు యూదులు అన్యులకు కూడ అందించబడుటవలన, ప్రపంచ మంతా చదువుట కొరకు వ్రాత రూపములో ఉన్న సువార్తలు ముద్రింపబడినవి. దేవుని రాజ్యమును గూర్చిన వేదాంతమును అన్ని దేశముల/జాతులలోని అధిక సంఖ్యాకులైన ప్రజలు అంగీకరించకపోయినప్పటికి, యేసుక్రీస్తు ద్వారా బోధింపబడిన నీతి, ఏదో ఒక విధముగా, ప్రపంచమంతట ఉన్న వ్యక్తులకు, కుటుంబములకు దీవెనకరముగా ఉన్నది. గత పాఠములోని అంశములు "క్రీస్తునందు" ఎలా నెరవేర్చ బడినవో, దానిని గూర్చిన వ్యాఖ్యానములు అందించబడినవి. యేసు ద్వారా బోధింప బడిన వేదాంత ములు, నీతి మరియు అభ్యాసమునందు క్రైస్తవులు విశ్వాసము కలిగి ఉన్నారు (లూకా 4:43). దేవుని రాజ్యమును బోధించుటకు పరిశుద్ధాత్మ నడిపింపు నంగీకరించమని యేసు అపొస్తలులకు తర్ఫీదు ఇచ్చినాడు (అపొ. కార్య. 20:25; 1 కొరింథీ. 2:10-13; 4:20; 2 కొరింథీ. 3:5).

## సంక్షేపము

ఎ. ఈ క్రింది ఆరు విషయములు నాలుగవ పాఠము ఉపోద్ఘాతము నుండి సంగ్ర హించబడినవి:

1. *"దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు **జీవాత్మ ఆయెను**" ఆది. 2:7. యోబు 33:4 చూడండి*
2. *"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; **స్త్రీని గాను పురుషుని గాను** వారిని సృజించెను." ఆది. 1:27. హెబ్రీ. 12:9; యాకోబు 3:9 చూడండి.*
3. *"ఎందుకనగా తన కుమారుడు **అనేక సహోదరులలో** జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" రోమా 8:29. 2 కొరింథీ. 5:16-19; కొలొస్స. 1:21-23; 3:12-14 చూడండి.*
4. ***దేవుని మొదటి నిబంధన:***

   *"అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" ఆది. 2:17; ప్రకటన 22:14, 19.*
5. *"**అందుకు సర్పము** - మీరు చావనే చావరు ... **దేవతలవలే ఉందురు.**" ఆది. 3:4. 2 కొరింథీ. 11:3 చూడండి.*

   *"అప్పుడు దేవుడైన యెహోవా -**ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటివాడాయెను.** కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యిచాచి జీవవృక్ష ఫలములను కూడా తీసికొని తిని నిరంతరము జీవించునేమో" ఆది. 3:22*
6. *"అప్పుడాయన ఆదామును వెళ్ళగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున కెరూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలలను నిలువబెట్టెను" ఆది. 3:24*

పైన చెప్పినవి **ఒకటి నుండి మూడు పాఠములలో** తెలుపబడిన వరుస ఆలోచనల సారాంశము. ఈ పాఠములు, దేవుడు మానవులను **ఎందుకు, ఎలా** సృజించినాడు మరియు **తప్పేమి జరిగినది** అను వాటిని గూర్చినవి. దేవుని రాజ్యములో ఒక భాగమైన మన ప్రస్తుత జీవితములను గూర్చిన బైబిలు సాహిత్యము యొక్క అర్థమును సరిగా గ్రహించుట కొరకు, క్రైస్తవులకు ఆధారము కలుగజేసిన ఈ మూడు తత్వముల గుర్తింపు అర్థము చేసికొని దానియందు విశ్వాసము కలిగియుండవలెను. అనేక మంది కుమారులను మహిమకు తెచ్చుటకు యేసుక్రీస్తుకు ఇవ్వబడిన రాజ్యము ఈ భాగము (హెబ్రీ. 1:9; 2:10). దేవుడు **మనలను ఎందుకు, ఎలా సృజించినాడను అంశము** బైబిలులోని వృత్తాంతమును చదువుచుండగా క్రైస్తవ "ఆలోచనాక్రమము యొక్క అత్యున్నత స్థాయి," అవుతుంది. క్రైస్తవులు వృత్తాంతములను ఏకకాలములో మూడు స్థాయిలలో చదువుతారు: మనము కథను మామూలుగా చదువుతాము; అదే సమ యములో "ఈ కథలో దేవుడేమిచేయుచున్నాడు?" అని అడుగుతాము. ఆ తరువాత, "దేవుడేమి చేయుచున్నాడో" అర్థము చేసికొనుటకు, మనలను దేవుడు ఎందుకు ఎలా సృజించినాడను దానికి అది ఎలా సహకరిస్తుందని అడుగుతాము. మన నిశ్చయ ములు (నమ్మకములు) మన ఊహలతో పనిచేయుట ద్వారా *మన **"ఆలోచన క్రమము,"** పురికొల్పబడుతుంది. దేవుని వాక్యమునందలి క్రైస్తవుల విశ్వాసము మన నమ్మకములను ఉత్పత్తి చేస్తుంది. ఈ నమ్మకము నందలి మన హృదయపూర్వక విశ్వాసమే, మన విశ్వాసము (హెబ్రీ. 4:2).

మానవ ఊహాశక్తి, దేవుని వాక్యములో దేవుడేమి చెప్పుచున్నాడో అను దానిలో మనము నిరీక్షణ కలిగియుండుటకు మనలను అనుమతిస్తుంది (రోమా 8:24, 25). చురుకైన ఊహాశక్తి లేకుండ బైబిలు చదువు వ్యక్తి మరియు దేవునియందు విశ్వాసముంచు వ్యక్తి వారు చదువు దాని ద్వారా శక్తి పొందలేరు. దేవుడు ఇవ్వజూపిన దానిని మనము కలిగియుండి మనకు మనము ఊహించుకొనుటకు మన ఊహ మనకు శక్తినిస్తుంది. ప్రస్తుతము దేవుడిచ్చే వాటన్నిటిని మనము

కలిగియుండక పోవచ్చును, అయితే మనము నిరీక్షణానందముతో "క్రీస్తునందు" జీవిస్తాము. మరొక విధముగా చెప్పవలెనంటే, మనము నిరీక్షించి విశ్వసించు వాటి యొక్క నిజ స్వరూపమును ఆనందించుటకు, మన విశ్వాసము మనలను అనుమతిస్తుంది. దేవుని రాజ్యములోనికి మన "విశ్వాస ద్వారము"ను నిరంతరముగా వెడల్పుగా తెరచుటకు మనము నిరీక్షించు ఒకేఒక మార్గము, క్రైస్తవుల వ్యక్తిగత బైబిలు అధ్యయనము.

యేసు మరియు అపొస్తలులు దేవుని రాజ్యమును ప్రకటించినారు (లూకా 4:43; అపొ. కార్య. 20:25). దేవుని వాక్యము నుండి మనము చదువు వాటికి సంబంధించి ఒకదానిపై ఒకటి చేయు పని మరియు మన విశ్వాసాభివృద్ధి ఉతకపై తిరుగు తలుపుతో పోల్చవచ్చును: మనము దేవుని వాక్యమును వింటాము; దానిని విశ్వాసముతో అంగీకరిస్తాము; కాబట్టి, మనము దేవుని రాజ్యములోనికి ఈ ఆత్మీయ ద్వారామును తెరచుట ద్వారా ప్రవేశిస్తాము: ఆ తరువాత దీనిని మరల, మరల, మరల చేస్తాము. క్రైస్తవులు "విశ్వాసము నుండి అధిక విశ్వాసము"నకు కదులుతారు; కాబట్టి "మహిమ నుండి అధిక మహిమకు" కదులుతారు. రోమా 1:17; 2 కొరింథీ. 3:18; 2 పేతురు 1:3-11. "కాబట్టి విశ్వాసమనునది నిరీక్షించువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్య మైనవి ఉన్నవి అనుటకు రుజువునైయున్నది" హెబ్రీ 11:1. మరొక విధముగా, పరలోక రాజ్యము క్రైస్తవుల మానసిక/ఆత్మీయ పరిసరములు కలిగి ఉంటుంది.

కాబట్టి, మన నీతి ప్రవర్తనాభ్యాసము ద్వారా మన విశ్వాసము "సంపూర్ణము చేయబడు"చుండగా మనము మన రక్షణలోనికి ఎదుగుతాము (మత్తయి 7:24; లూకా 17:20, 21; ఫిలిప్పీ. 3:7-14; యాకోబు 2:22; 1 పేతురు 2:2; 2 పేతురు 1:3-11). మన ప్రభువు రాజ్యములో మన ఆత్మీయ పరిసరమును బట్టి మన సహోదర, సహోదరీలతో మన ప్రీతిగల ప్రవర్తన సాధ్యపరచబడుతుంది (మత్తయి 5:8, 9; 1 పేతురు 1:22-25). దేవుని రాజ్యములో క్రైస్తవుల పౌరసత్వము నిత్యము ఉంటుంది (ఫిలిప్పీ. 2:12-16; 3:20, 21). దేవుని రాజ్యపు మన స్వాస్థ్యమును గూర్చి "వచ్చును" అను పదజాలము మనము ఆలోచించవచ్చును. ఎందుకంటె, మన స్వాస్థ్యము దేవుని ద్వారా రక్షించబడుతుంది. అయితే ఆ రక్షణ మన విశ్వాసముపైఆధారపడి ఉంటుంది (1 పేతురు 1:3, 4).

"ఆదాము మనలో ఒకనివంటివాడాయెను" అను **మూడవ పాఠము**లోని అంశపు అధ్యయనము యొక్క సందర్భములో దేవుని కృప కొరకైన మన అవసరత అర్థము చేసికొనబడుతుంది. ఆది. 3:22 చూడండి. దీనర్థము, మంచేదో, చెడు ఏదో తెలిసి కొనే సామర్థ్యము దైవము కలిగి ఉన్నాడు. సాతానును ఎదుర్కొన్నప్పుడు యేసు దీనిని నిరూపించినాడు (మత్తయి 4:1-11). ప్రజలందరు ఆదాము నుండి వచ్చుటవలన మనము "మంచి చెడులు తెలిసికొను" సామర్థ్యము కలిగియున్నాము (1 కొరింథీ. 15:44-49). మన సమస్య: మనము సామర్థ్యము మాత్రమే కలిగి ఉన్నాము. దేవుని వాక్యము నుండి మంచేదో, చెడేదో మనము తెలిసికొనవలసియున్నది (హెబ్రీ. 5:14). మన మనస్సు, మనస్సాక్షులు పరిపక్వత చెందిన దగ్గరనుండి మనము చెడుకు బదులు మంచిని ఎన్నుకొను బాధ్యత కలిగియున్నాము (రోమా 2:15).

బి. నాలుగవ పాఠము నుండి ఏడవ పాఠము వరకు బైబిలు విద్యార్థులు అర్థము చేసికొనవలసిన బైబిలు అంశములు, ఈ వరుస క్రమమును నమ్మి దానియందు విశ్వాసముంచవలెను. పాత నిబంధన యొక్క ఆత్మీయ "లోతైన" అధ్యయనములు వారికి అవసరము కనుక, అవి క్రైస్తవులకు విశ్వాస నిర్మాణ ఇటుకలవుతాయి. క్రొత్తనిబంధన ప్రతులు చదువుట కొరకు ఆధారమైన ఆత్మీయతత్వములను ఈ అంశములు తెలియజేస్తాయి. అయినప్పటికి, దేవుడు మనలను ఎందుకు ఎలా సృజించినాడు అను దానిలో మన విశ్వాసమును వృద్ధిచేసికొనక ముందు, అవిసరిగా అర్థము చేసికొనబడవు మరియు విశ్వాసముతో అంగీకరించబడవు. ఆదాము హవ్వలు నిబంధన మీరుట వలన మానవాళికి ఏమి జరిగినదో మనము ఎరిగి, నమ్మిదానిలో విశ్వాసముంచునంత వరకు దేవునికృపా కథలో సమానము కాలేము.

పాత నిబంధన నుండి క్రొత్త నిబంధనలోనికి దేవుని కథ యొక్క ఉద్దేశమును అనుసరించుటకు, దేవుడు మన కొరకు నిబంధనలను ఉపయోగించుట మరియు అబ్రాహాముతో ఆయన చేసిన వాగ్దానములు, అర్థము చేసికొనబడవలసియున్నది. ఉదాహరణకు, "వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు" రోమా 11:26, 27 అను దానిని మనము అర్థము చేసికొనలేము. "ఇశ్రాయేలీయు లందరు" అంటే అమెరికాలో, మధ్య ఈశాన్యములో ఎక్కువ వివాదమైన, భౌతిక ఇశ్రాయేలు సృష్టించిన "క్రైస్తవ సీయోనువాదం" అను తప్పు ఉద్దేశము కాదు. అపొస్తలుడైన పౌలు, పాత నిబంధనలోని భౌతిక ఇశ్రాయేలు నుండి క్రొత్త నిబంధ నందలి అపొస్తలుల కార్యములలో ప్రారంభమైన ఆత్మీయ ఇశ్రాయేలు వైపునకు రోమాలోని పరిశుద్ధులను జాగ్రత్తగా కదలించినాడు. రోమా తొమ్మిదవ అధ్యాయము నుండి పదకొండవ అధ్యాయము వరకు చూడండి. యునైటెడ్ నేషన్స్ సభ్యులు దీనిని చదివి బైబిలులోని ఈ భాగమును అంగీకరించినట్లయితే, ఇది లోకమునకు ప్రయోజనకర ముగా ఉంటుంది.

యేసు బోధలు, మానవుల కొరకు ప్రస్తుత దేవుని నిబంధనలో జీవనియమములై యున్నవి (హెబ్రీ. 8:10-12). దేవుడు మానవులతో ఎప్పుడూ నిబంధనల ద్వారా పని జేస్తూఉంటాడు. దేవుని వాక్యమును వినుట, అర్థము చేసికొనుట మనము అర్థము చేసికొనిన దానిలో మన విశ్వాసము వర్ధిల్లుట మరియు మన విశ్వాసమునకు విధేయత చూపుట, క్రైస్తవుని హృదయము, మనస్సులలో క్రొత్త నిబంధన ధర్మములు వ్రాయ బడుటకు ఒక పద్ధతియైయున్నది (రోమా

1:5; 16:25, 27). ఈ ఆత్మీయ ఎదుగుదల యొక్క క్రమము, యేసు క్రీస్తు స్వరూపములోనికి క్రైస్తవుని వ్యక్తిత్వము శీలము నిరంతరము మార్పుచెందుటయైయున్నది. "ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను" యోహాను 1:4, అందువలన, క్రొత్త నిబంధనలోని జీవనియమమును మనము అంగీకరించినప్పుడు, మనము యేసుక్రీస్తు స్వరూపము లోనికి మార్చబడతాము. క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు వ్యక్తిగతముగా మన జీవ నియమమైయున్నాడు. ఆజ్ఞాతిక్రమము పాపము (1 యోహాను 3:4).

1. రోమా 5:12-14లో అపొస్తలుడైన పౌలు వివరించిన "జీవాత్మల"తో సంబంధ మును "పొంది నిర్వహించుటకు," దేవుడు నిబంధనలను మరియు మెల్కీసెదెకు యాజకత్వమును ఎలా ఉపయోగించుచున్నాడో చూపించుట నాలుగు, ఐదు పాఠముల యొక్క గురి. ప్రజలందరు ఆదాము పోలికలో ఉండుటవలన పాపము లోకములోనికి ప్రవేశించినది; కాబట్టి పరిపక్వత చెందిన ప్రజలు దేవుని చిత్తమునకు మనలను మనము లోబరచుకొనుట నేర్చుకొనుచుండగా మనలను నీతిమంతులుగా తీర్చు కృపను ఆనంది స్తాము. దేవుని చిత్తము మరియు వాగ్దానములు దేవుని నిబంధనల యందు చేరి యున్నవి. మొదటి మూడు పాఠములలోని లేఖనములలో మన "విశ్వాసా ధారము"ను రూపించుకొనిన తరువాత, నాలుగు, ఐదు పాఠములలోని అంశములు, క్రైస్తవుల ద్వారా తేలికగా అర్థము చేసికొనబడతాయి. బైబిలు చదువుటకు ఇది ఒక వరుస క్రమమయిన పద్ధతి. అదే సమయములలో ఇది ఒక వరుస క్రమమయిన విశ్వాస నిర్మాణ అభ్యాసము.

   గమనిక: పరిపక్వత చెందిన యౌవనులు ఎదుర్కొను సవాలులను ఆలోచించు టకు, దయచేసి ద్వితి. 1:39; యెషయా 7:16; ఆమోసు 5:15; రోమా 12:9; 16:19; హెబ్రీ 5:14 చూడండి. "ఏదెను తోట తరువాత" ఉన్న పరిస్థితులలో, మంచితో చెడును జయించుట ఎరిగి బాధ్యతవహించుట కొరకు, యౌవనులు, అతుడు ఆమె ఇటీవల పొందిన సామర్థ్యము జీవము లేక మరణము అవు తుంది (ద్వితి. 30:15). వారు తమ జీవితకాల ప్రయాణమంతటిలో మేలుతో కీడును జయించుట నేర్చుకొను టకు దేవుని కృప అవసరమైయున్నది. దయ చేసి నాలుగవ పాఠమును మరల చదవండి.

   ఆదాము హవ్వలు తోటలో తమ అమాయకత్వపు స్థితికి తిరిగి వెళ్ళలేరు; కాబట్టి, మంచి తలిదండ్రులు వారి పిల్లలతో పనిజేసినట్లు, ఆదాము నుండి మోషే వరకు ఉన్న ప్రజలతో దేవుడు పనిజేసినాడు. వారి పాపములు "లెక్కిం చబడలేదు;" భూమి మీద అనేకమంది జీవితములలో మరణమే లినది (రోమా 5:12-14). మెల్కీసెదెకు యాజకత్వ కాలములో దేవుని నిబంధనలోని చట్టము, జీవనియమమయి ఉన్నది. దయచేసి ఐదవ పాఠమును మరల చదవండి. యేసుక్రీస్తు యాజకత్వము ఈ క్రమములో ఉన్నది (హెబ్రీ. 7: 11-17). ప్రజలందరు ఆదాము నుండి వచ్చుట వలన, పిల్లలు వారి మనస్సులు, హృదయములు, మనస్సాక్షులు మరియు శరీరములలో పరిపక్వత చెందిన తరువాత, వారి అమాయకపు స్థితికి తిరిగి వెళ్ళలేరు. పరిపక్వత చెందిన వారి మనస్సులు, మనస్సాక్షులు; వారి ఆలోచనలు మరియు ప్రవర్తనను గూర్చి వారిని బాధ్యులను చేస్తాయి (రోమా 2:15). వారు మంచి అనుకొన్న దానిని చేయనప్పుడు, వారి "ఆత్మల" మనస్సాక్షి దోషారోపణతో వాతవేయబడు తుంది. పరిపక్వత చెందిన ప్రజలందరికి ఇది సంభవిస్తుంది, ఎందుకంటె అందరు "ఆదామునందు"న్నారు కాబట్టి, క్రైస్తవులు "ఆదాము నందు, క్రీస్తు నందు" నీతిమంతులుగా తీర్చబడిన జీవితములు కలిగి ఉన్నారు. రోమా 5:18; 1 కొరింథీ. 15:22 చూడండి.

   అపరాధము, ఆదాము హవ్వలు దేవుని నుండి దాగుకొనునట్లు చేసినది. అందుకనే, దుష్క్రియలనభ్యసించు ప్రజలు దేవుని వాక్యము చదువుటలో ఆనందించరు. యోహాను 3:19, 20 చూడండి. చెడు ప్రవర్తన అనగా మంచి చేయుటకు ఎన్నుకొనక పోవుట; అనగా ప్రస్తుత పరిస్థితిలో ప్రయోజనకరము కాని విధానములో ప్రవర్తించుట (రోమా 12:21). అపరాధము ప్రజల మహిమను దొంగిలిస్తుంది. యేసు సిలువపై మరణించి తద్వారా పాపము కొరకు దేవుని బలిఅగుటకు కారణము, మన స్వాక్షిలో నుండి దోషారోపణను తీసివేయుటకు తగిన వేరే బలి లేకపోవుట. హెబ్రీ. 9:8-15 చూడండి. విశ్వా సము ద్వారా నడిపింపబడి, మారుమనస్సు పొంది తిరిగి జన్మించిన పాపులకు మాత్రమే ఈ కృప పనిజేస్తుంది.

2. ఆరవ పాఠము, దేవుడు అబ్రాహాముతో చేసిన "వాగ్దాన నిబంధన" యొక్క అధ్యయనము (ఆది. 12:1-3; నిర్గమ. 2:24). ఈ పాఠము యొక్క గురి, దేవుని నిబంధనలయందు విశ్వాసము కలిగిన ప్రజలు మాత్రమే, ఎలా దేవుని "వాగ్దాన సంతానము"ను గుర్తింపును పొందుతారో చూపించుట. యాకోబు ద్వారా అబ్రాహాము ఆత్మీయ సంతానము యొక్క గుర్తింపు ఇది. "వాగ్దాన సంతానము" అను వేదాంతముపై ఆధారపడి, అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానములో అన్యులు కూడ చేర్చబడి యున్నారు. యేసుక్రీస్తు రాజు, ప్రధాన యాజకుడు అయిన తరువాత కొన్ని సంవత్సర ముల వరకు, దేవుని ద్వారా వారికి "విశ్వాస ద్వారము" ప్రాథమికముగా తెరువబడక పోయినప్ప టికి, అన్యులు చేర్చబడియున్నారు. ఆది. 12:1-3; అపో. కార్య. 10:1-6, 47; 11:18; 14:27; రోమా 9:6-8, 24-26 చూడండి.

3. పాతనిబంధనలో, దేవుని కథనందు, దేవుని రాజ్యము వారిలో ఉన్న ఆనంద ముగల ప్రజలను గుర్తించుటకు ఏడవ పాఠము సమర్పించబడినది. మత్తయి 6:10లో యేసు

ప్రార్థన మరియు లూకా 17:21లో "దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చును?" అను ప్రశ్నకు ఆయన స్పందించిన సమాచారముపై ఆధారపడి వారి పౌరసత్వమున్నది. వ్యక్తుల జీవితములలో ఎక్కడ దేవుని చిత్తము నెరవేర్చ బడుతుందో అక్కడ దేవుని రాజ్యము కనుగొనబడుతుంది. హెబ్రీ. 11వ అధ్యాయములో వరుసగా వ్రాయబడిన విశ్వాస ప్రజలలో మరియు స్వభావ సిద్ధముగా దేవుని చిత్తమును నెరవేర్చిన అన్యులలో దేవుని రాజ్యపు జీవితము కనుగొనబడినది (రోమా 2:14, 15). సృష్టిలో దేవుని ఉద్దేశ మును మనమర్థము చేసికొనక పోయినట్లయితే, పాతనిబంధనలోని దేవుని కథ బైబిలు విద్యార్థు లకు నిరుత్సాహకరముగా ఉంటుంది. ఆ వృత్తాంతములలో, దేవుడు, తన నిత్యరాజ్యములో పిల్లల కొరకు చూస్తున్నాడని మనమర్థము చేసికొనినప్పుడు, వారిలో శేషమునుండి తన నిత్యపిల్లలను కలిగియుండుటకు దేవుడు చేసిన ప్రధాన మరియు స్వల్ప కదలికలను మనము అభినందిస్తాము. రోమాలోని పరిశుద్ధులకు "శేషము" యొక్క ఆలోచనను పరిచయము చేయుటకు, అపొస్తలుడైన పౌలు ఏలీయాను గూర్చిన కథను ఎన్నుకొని నాడు. రోమా 11:1-6 చూడండి.

దేవుడు తన రాజ్యములో పిల్లలను అభివృద్ధిపరచుటలో ఉన్న ఆత్మీయ ఎదుగుదలకు సంబంధించిన శక్తులను గూర్చి క్రైస్తవులు గ్రహించ కోరుకొన వలెను. సృష్టిలో ఇది దేవుని ఉద్దేశము. పరిశుద్ధాత్ముడు పూర్తిగా మమేకమ వనంత వరకు, ఆయన ఉద్దేశము "మానవుల మనస్సులలోనికి ప్రవేశింప లేదు" (1 కొరింథీ. 2:6-13). దేవుడు మనకిచ్చిన మహిమ కొరకైన అవసరత మరియు అన్ని ఇతర సహజ అవసరతల కొరకు "దేవుని కుమారుల" ప్రణాళిక తృప్తిని ఇస్తుంది (మత్తయి 6:33; రోమా 8:16). ప్రజలను సృజించుట కొరకైన దేవుని ఉద్దేశము అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో ప్రారం భము కాలేదు; సృష్టికి ముందే అది ఆయన మనస్సులో ప్రారంభమ యినది. "దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనేయున్నది" 1 కొరింథీ. 4:20 అని అపొస్తలుడైన పౌలు చెప్పినట్లు దేవుని రాజ్యమున్నది. దేవుని రాజ్యమునుండి కొద్దిగా వేరైన "దేవుని సంఘమును" గూర్చి పౌలు మాట్లాడలేదు.

క్రైస్తవులు, దేవుని నిత్యరాజ్యము మరియు మనలను సృజించుట కొరకైన దేవుని సంకల్పమును మన మనస్సునందుంచుకొని, ఆదికాండమునుండి ప్రకటన గ్రంథము చివరివరకు ఉన్న దేవుని కథను చదువుతాము. దానిలో వేరే కథ లేదు; అయితే, క్రైస్తవ్యముతో తమ్మును తాము గర్తించుకొనిన ప్రజలు, అనేక ఇతర కథలను అభివృద్ధి పరచినారు, మరియు అనేక గుంపులు వాటిని సత్యమని నమ్ముచున్నాయి. తమ్మును తాము బోధకులు, పండితులు అని ప్రకటించుకొనువారు దేవుని కథనుండి స్పష్టముగా వేరైపోయినారు, అది, వారు సాతాను బోధకులని వారిని అనుమానించునట్లు చేస్తుంది (2 కొరింథీ. 11:12-15; 2 తిమోతి 4:3-5; 2 పేతురు 2:1-3; యూదా 17, 18). వారు తమకు తామే ఈ ఎన్నిక చేసికొనియున్నారు. పేతురు, యూదాలు చెప్పినట్లుగా, "వారిని ఏమి చేయవలెనో దేవునికి తెలుసు." ఈ అధ్యయన ములో మన సంబంధము "అబద్ధపు కథల పెట్టె"లో తమ్మును తాము మూసివేసికొనిన వారి అనుచరులను గూర్చినది. తప్పించుకొను మార్గము ఒకే ఒకటున్నది మరియు ఈ పుస్తకము యొక్క గరి అదే. దేవుని కుమారులుగా ఉండకోరుకొను మరియు దేవుని రాజ్యములో జీవమును స్వతంత్రించుకొను, క్రైస్తవులు, బైబిలును వరుస క్రమ పద్ధతిలో చదువవలసిన అవసరమున్నది.

దేవుడు లోకమును సృజింపక మునుపు ఆయన మనస్సులో ఉన్న దానితో మనము మన అధ్యయనమును ప్రారంభించవలెను (రోమా 8:28-30). ఆయన మనస్సులో ఉన్న ఆయన కథ యొక్క ఉద్దేశమును మనము చూడ వలెను (రోమా 8:5-17; 14:17, 18). యేసు రాకడను గూర్చి ఆయన మనకేమి చెబుతాడో మనము వినవలెను. మానవులను సృజింపక ముందు దేవుడు తన మనస్సులో ఏమి కలిగి యున్నాడో దానిని యేసు తీసికొనివస్తాడు (హెబ్రీ. 2:10-13). దేవుని పిల్లలు మాత్రమే వారసులు (మత్తయి 19:29; 25:34; యాకోబు 1:12; 2:5; ప్రకటన 21:7).

"సంఘము" అను పదమునకు దానిని తగ్గించుట ద్వారా మన మతమును మనము తేలికపరచుకొనకూడదు. "ఫలములు ఫలించుట"ను కేవలము బైబిలు పఠనము ఆరాధనకు తగ్గించకూడదు. మనము వ్యక్తిగతముగా దేవుని శక్తికి సంధింపబడి ఉన్నాము. పాత నిబంధనలో ప్రజలను తన శక్తితో కలుపు టకు ఆయన అనేక నిబంధనలను, తత్వములను తన సాధనములుగా ఉపయోగించినాడు. "క్రీస్తు నందు" ఆత్మీయ ఆశీర్వాదములన్నిటిని క్రైస్తవులు ఆనందిస్తారు. మనము లోకమునకు ఉప్పు మరియు వెలుగైయున్నాము (మత్తయి 5:3-16). కాబట్టి మనమాలాగే ఉందాము!

సి. ఐగుప్తులోని బానిసత్వము నుండి యాకోబు ద్వారా వచ్చిన అబ్రాహాము సంతాన మును పునరుద్ధరించుటకు దేవుడు చేసిన కదలికల సందర్భములో ఎనిమిది నుండి పది పాఠములు సమర్పింపబడినవి. ఈ కాలమునకు సంబంధించిన సమయములో, ఇశ్రాయేలీయుల శేషము యొక్క మనస్సులు, హృదయములలో దేవుని రాజ్యమును నిర్వహించుటకు దేవుడు లేవీయ యాజకత్వమును ఉపయోగించినాడు. నిర్గమ. 24:7, 8; 31:16, 17; ద్వితీ. 7:9; 31:9; యెషయా

42:6; యిర్మీయా 11:10 చూడండి. మానవులను సృజించుట కొరకైన ఆయన సంకల్పమును దేవుడెప్పటికి విడిచిపెట్టడు (యెషయా 43:5-7). అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనలను అర్థము చేసికొనిన క్రైస్తవులు, దేవుడు యాకోబు ద్వారా అబ్రాహాము సంతానముతో తన "వాగ్దాన నిబంధన"ను ఎలా జరిగించినాడో కూడా అర్థము చేసికొనవలెను. దేవుడిప్పుడు తన నూతన నిబంధననందు, యేసుక్రీస్తు ద్వారా అబ్రాహాముతో చేసిన నిబంధనను సమాప్తి చేస్తున్నాడు. కాబట్టి, సృష్టిలో దేవుని ఉద్దేశమును ముగించుటకు, మెస్సీయ రాకకు సరియైన సమయము వచ్చు వరకు, భౌతిక ఇశ్రాయేలీయులు "గృహనిర్వాకులు, సంరక్షకుల" క్రింద ఉంచబడుటను గూర్చి ఈ మూడు పాఠములలోని విషయములు, దేవుని ద్వారా ఉపయోగించబడి నవి (రోమా 8:17-25; గలతీ. 4:1-7). ప్రజల శేషము తన పిల్లలుగా ఉండుటకు వారిని రక్షించుటకు దేవుడు, యాజకత్వమును, ఇశ్రాయేలు దేశమును మరియు ప్రవక్తలను సాధనములుగా వాడుకొనినాడు. మెస్సీయ వచ్చి ఇశ్రాయేలీయుల మధ్య జీవించిన తరువాత "వాగ్దాన పిల్లల" కొరకు, కొనసాగించు ప్రణాళికలో ఆయన ఈ తత్వములను కూడ వాడుకొనినాడు.

1. మోషే నుండి యేసుక్రీస్తు పరమునకు తిరిగివెళ్ళు వరకు లేవీయ యాజ కత్వము ఎలా పనిచేసినదో చూపించుట ఎనిమిదవ పాఠము యొక్క ప్రత్యేక గురి. అది ఇశ్రాయేలీయులకు, వ్యక్తిగతముగా మరియు దేశముగా దేవుని "గృహనిర్వాహకులు, సంరక్షకుల" వలె పనిచేసినది. (గలతీ. 4:1-7). మొదటి ప్రధాన యాజకుడు మోషే సహోదరుడైన అహరోను (సంఖ్యా. 25:10-13).
2. తొమ్మిదవ పాఠము: దేవుడు, భౌతిక ఇశ్రాయేలు దేశమును ఎందుకు ఎలా రూపించినాడో తెలిసికొనుట ఈ పాఠము యొక్క గురి. దేవుడు తన రాజ్య మును నిర్వహించుటకు, యాకోబు ద్వారా అబ్రాహాము సంతానము వలన దేవుడు వాగ్దానము చేసిన దేశము, దేవుడు ఉపయోగించిన మరొక ఆధార పద్ధతి. ఇశ్రాయేలీయులు విగ్రహారాధికులతో సహవసించి విగ్రాహారాధికులు అయినందు వలన వారు సర్వశక్తిమంతుడైన దేవునితో సంబంధమును కోల్పోయినారు. విగ్రహారాధికుల సమాజముల నుండి వారిని వేరు చేయుట కొరకు దేవుడు అభివృద్ధిపరచిన ఆయన దేశము ఆయన సాధనముగా పని చేసినది.
3. ఆయన దేశము, అనగా ఆయన రాజ్యమైన ఇశ్రాయేలుపై మనుష్యులు పరిపాలించుటకు ఆయన అనుమతించినప్పటికి, తన ప్రభుత్వమును నిర్వ హించుటకు దేవుడు ప్రవక్తలను ఎలా ఉపయోగించుకొనినాడో అర్థము చేసి కొనుట పదవ పాఠము యొక్క ప్రత్యేక గురి (1 దిన. 28:5). అభిషేకించబడిన మెస్సీయను గూర్చి దేవుడు ప్రవక్తల ద్వారా మాట్లాడినాడు. అది దానిలోనే సంపూర్ణమయిన మరియు ప్రాముఖ్యమైన అధ్యయనము. హెబ్రీ పదకొండవ అధ్యాయములో చెప్పబడిన వారి లాంటి దేవుని ప్రజలకు దేవుని నిబంధనల యందు వారి విశ్వాసము కొరకు ఇది చాలా ప్రాముఖ్యమైనది. క్రీస్తు అనగా మెస్సీయ వచ్చు వరకు ఆయన నిబంధనలు సంపూర్ణము కాలేదు (హెబ్రీ. 11:39, 40). మెస్సీయకు సంబంధించిన పాత నిబంధన ప్రవచనములు యూదులకు చాలా ప్రాముఖ్యమైనవి. ఆయన వచ్చినప్పుడు క్రీస్తును గుర్తించుటకు వారికి సహాయకరముగా ఉండునట్లు కొన్ని భాగములు ఇవ్వబడినవి; దురదృష్టవశాత్తు, నజరేయుడైన యేసును మెస్సీయగా గుర్తించుటలో అనేకులు తప్పిపోయినారు. ప్రవచనములను గూర్చి లోతైన అధ్యయనము చేయుటకు ఈ పుస్తకములో స్థలము చాలదు. "దేవుని రాజ్యము" అని పేరు పెట్టబడిన నా పుస్తకములో నాలుగవ భాగము, "ప్రవచన ములోని రాజ్యము వాస్తవమైనద"ని దయచేసి చూడండి. ఈ అంశము కొరకు ఎనిమిది పాఠములు సమర్పించబడినవి. ఈ పుస్తకము నా వెబ్సైట్ నందు ఉంచబడినది. www.kingdomofchrist.info

*ఫీ మరియు స్టార్ట్ చే వ్రాయబడిన "హౌటు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్" చూడండి.